# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 69 సంచిక: 46
18-11-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# ఆస్తుల వివరం అడిగితే ఆగ్రహావేశాలెందుకు?

నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ శ్రీ వి. పి. సింగ్ స్వంత ఆస్తుల స్వచ్ఛంద ప్రకటన మన ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మెడకు డప్పులాగా తగులుకున్నది. గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లయింది ఆయన నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ కూడా కావడంతో కక్కాలేక, మింగాలేక గిలగిలలాడిపోతున్నారు. తనను తాను సత్యవ్రతుడిగా, సచ్ఛీలుడిగా, సత్యవాక్య పరిపాలకుడిగా, సత్యహరిశ్చంద్రుడి స్వంత సోదరుడిగా అభివర్ణించుకుంటుండిన ఎన్టీ రామారావు ఇప్పుడు తన మనసులోని మాలిన్యాన్ని మురికిని తానే బయట పెట్టుకున్నాడు.

ఎన్టీ రామారావు 1983 నాటి ఎన్నికల ప్రచారంతోనే తన ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను తన మంత్రులందరి ఆస్తులను ముందుగా ప్రజలకు వెల్లడిచేస్తానని వాగ్దానం చేశాడు. అయితే ఎన్నికల తర్వాత అందరు రాజకీయ వాదులవలె ఆ సంగతి మర్చిపోయాడు. అప్పుడెప్పుడో పత్రికలవారు నిలదీయడంతో సీల్డు కవరులో వివరాలు వ్రాసిపెట్టామని చెప్పాడు.

**మా రాజకీయ పరిశీలకుడు**

ఆ సీలు విప్పిందిలేదు - లోపల విషయం బయట పెట్టిందీలేదు. ప్రజలుకూడా దాని సంగతి మర్చిపోయారు.

ఇప్పుడు వి పి సింగ్ తాను అలహాబాద్ ఉపఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటను నెరవేర్చడంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. పత్రికలవారు ఆ సంగతి అడిగినప్పుడు ముఖ్యమంత్రి ఏదో ఒక వాయిదావేసి సరిపెట్టివుంటే ఏ పేచీలేకుండా పోయేది! కాని ఆయన తన ఆస్తి వివరాలు ప్రధాన కార్యదర్శి వద్ద వున్నాయని చెప్పాడు. ప్రతిపక్షనాయకులు, పత్రికా విలేఖరులు వెంటనే ప్రధాన కార్యదర్శిని తగులుకున్నారు. ఇంత త్వరగా వీరిట్లా ప్రతిస్పందిస్తారని ఎన్టీఆర్ ఊహించలేదు. ప్రధాన కార్యదర్శి దగ్గర ఏదైనా కవరు వుంచేకదా ఆయన దాన్ని విప్పిచెప్పడానికి? నిజంచెప్పి నిష్ఠురపడడమెందుకని ఆయన నెపం ముఖ్యమంత్రి పైనే త్రోశారు.

గోడకుకొట్టిన బంతివలె తాను అనాలోచితంగా చెప్పినమాట తనపైకే తిరిగివచ్చి డప్పులాగా బిగుసుకోవడంతో ఎన్టీఆర్ ఉక్కిరి బిక్కిరై పోయాడు. కక్కాలేక మింగాలేక తబిబ్బవడపోతున్నాడు. ఆ అయోమయంలో ఆయన పత్రికలవారిపై ఆగ్రహపడి మరింత సమస్య సృష్టించుకున్నారు.

అధికారంలోకి వచ్చినతర్వాత అవినీతికి పాల్పడి అదనపుఆస్తులు సేకరించకుండా చూడడానికే ముందుగా ఆస్తులు ప్రకటించాలని కోరేది! ఈ సత్సంప్రదాయాన్ని భారతీయ రాజకీయవాదులెవరూ పాటించలేదు. అదృష్టావశాస్తూ ఎన్టీఆర్ ఒక్కడే నేరస్తుడుకాడు. కాని మిగతావారి వలె మౌనంగావుండక ప్రజల మెప్పుకోసం గొప్పకుపోయి ముందుగా మాట ఇవ్వడంతోనే ఈ పేచీవచ్చింది. ఇది ఆయన త్రవ్వుకున్న గొయ్యిక్రిందే లెక్క.

ఎన్టీ రామారావు నిజంగా నిజాయితీ పరుడైతే, పదవిలోకి వచ్చిన తర్వాత అవినీతికిపాల్పడి అక్రమార్జన చేయకుంటే ఆస్తుల వివరాలు చెప్పడానికి అంత ఆగ్రహపడాల్సిన అగత్యమేమున్నదనేదే ఇప్పటి ప్రశ్న! ఆయన ఆస్తులు వెల్లడి చేయడానికి భయపడేకొద్దీ, ఆయనా అవినీతి పరుడేనన్న అనుమానం ప్రజలలో ప్రబలుతున్నది.

నిజానికి ఎన్టీ ఆర్ గద్దెనెక్కినతర్వాత హైదరాబాదులో అధికభాగం ఆస్తులు సమకూర్చుకున్నారు. రాయల్ హోటల్, వసంతవిహార్, సంధ్య థియేటర్, గండిపేట నాచారం ఆశ్రమాలు తదితరాలన్నీ ఇటీవలం సమకూర్చుకున్నవే! మొదటి మూడు భవనాలు ఒక్కొక్కటి ఐదారు కోట్ల విలువ చేస్తాయి. ఇక మద్రాసులో కొత్తగా కట్టిన భవనాలు, కొన్న స్థలాలు అసంఖ్యాకం! చంద్రబాబు వంటి అల్లు

—తరువాయి 7వ పేజీలో



# బుద్ధుడి పేరుతో కోట్లు దుబారా!

పిసిసి అధ్యక్షుడు శ్రీ ఎన్. జనార్దన రెడ్డి అమర్త్య ముఖ్యమంత్రిని మధ్య యుగాలనాటి చక్రవర్తిగా అభివర్ణించారు. హుస్సేన్‌సాగర్‌లో నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం చెక్కిస్తున్న బుద్ధ విగ్రహాన్ని చూస్తుంటే ఆమాట అక్షరాలా నిజమనిపిస్తుంది.

అరవై అడుగుల ఎత్తుగల్గిన ఈ బుద్ధ విగ్రహంవల్ల బౌద్ధ యాత్రికులకు భాగ్యనగరం పెద్దయాత్రాకేంద్రంగా మారుతున్న మాట వాస్తవమే. అయితే దీని ప్రతిష్ఠాపన వెనుక ముఖ్యమంత్రి నిజోద్దేశ్యం అది కాకపోవడమే దురదృష్టకరం! పాతకాలం రాజులు తమపరిపాలన స్మృతిచిహ్నంగా, విజయ చేతనంగా దేవాలయాలు, స్థూపాలు నిర్మించినట్లు ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠింపచేస్తున్నారు. తన ఐదేళ్ళ పరిపాలన చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోవడానికి ఈ విగ్రహం ఉపకరిస్తుందని ఆశపడుతున్నారు.

ఒకవ్యక్తి, వ్యక్తిగత ప్రచారంకోసం,

—తరువాయి 7వ పేజీలో


## మానస క్లినిక్

మానసిక, నరముల వైద్యశాల
ఆర్.టి.సి. బస్టాండుదగ్గర; నెల్లూరు-3 ఫోన్: 4030

**16-11-88** తేది ప్రారంభింపబడిన శుభసందర్భంలో శుభాకాంక్షలు అందజేసిన, విచ్చేసిన ముఖ్య అతిథులకు తోటి వైద్యమిత్రులకు తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

డాక్టర్. వి. గంగాధర్
M.B.B.S. DPM (NIMHANS)
మానసిక, నరాల రోగనిపుణులు



## విలువైన బహుమతులందుకోను ఇక పదిరోజులే వ్యవధి వుంది

మీరు కలలుకనే హీరోహోండా మోటార్ సైకిల్‌ను
ఇక 10 రోజులలోనే స్వంతం చేసుకోండి.
ఇదే ఆఖరి అవకాశం-అందరికంటే ముందేరండి!
మ్యారేజి సీజన్ సందర్భముగా
మున్నెన్నడు చూడని క్రొత్తరకాలు సఫారీస్, సూట్స్, సూటింగులు.
షర్టింగులు, Raymond's Park Avenue Ranges-
Ties, Socks, Belts, Hand kerchieves
తెప్పించి వున్నాము.

## రేమాండ్స్ - విమల్
ఆథరైజ్డ్ షో రూం.



రూ 200 లకు వస్త్రములు కొనండి
రూ 30,000 ల ఉచిత బహుమతులు పొందండి!
ప్రథమ బహుమతి: హీరోహోండా మోటార్ సైకిల్
ద్వితీయ బహుమతి: కెల్వినేటర్ ఫ్రిజ్
తృతీయ బహుమతి: 20 వాల్ క్లాక్స్ (20 మెంబర్లకు)
ఈ గొప్ప అవకాశం కొద్ది రోజులు మాత్రమే!

## విమల్ సిల్క్ హౌస్
కాపువీధి * నెల్లూరు-1
డీలర్స్: రేమాండ్స్ · విమల్ · దిగ్‌జాం · గ్వాలియర్



గొప్ప తగ్గింపు ధరలతో

## BPL-TV-VCR
ఎల్లప్పుడు అత్యుత్తమం!



రిమోట్ తోని మానిటర్ కలర్ టి.వి. రూ.10,598-10
VHR-1110
HQ VHS వి.సి.ఆర్. రూ.13,996-70

- 8801 LAR MONITOR CTV WITH FULL REMOTE Rs..11,751-80
- 8061 LT CONVENTIONAL CTV WITHOUT REMOTE Rs.9,738-20

SAINATHAN & Co.
NELLORE
Phone: 5078

# మండలాలు పెట్టడ మెందుకు-ముండ మోయించడ మెందుకు?

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగి ఒకటే ముప్పాతిక సంవత్సరం గడచి పోయింది. 1987 మార్చి 11 తేదీ జరిగాయి ఎన్నికలు. అంటే మండలాధ్యక్షుల పదవీకాలం మూడవవంతు హరించుకొని పోయిందన్నమాట. ఈ ఏడాదిన్నర కాలంలో ఈ ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు చేసిన మేలేమిటో పరామర్శించుకుందామంటే ఏమీ కన్పడటంలేదు. ఎందుకు ఎన్నికైనారో, ఎన్నికై ఏమి చేస్తున్నారో అర్థమే కావటంలేదు. పనీపాటా లేకున్నా ఎమ్మెల్యేలకు వ్యక్తిగత ప్రతినిధులు, శాసనసభా సమావేశాలు, హైదరాబాదు రాకపోకలు కాలక్షేపం వుంటాయి. మండలాధ్యక్షులకు ఆ పనీ లేదు; వారిని పట్టించుకునేవాడులేడు. వారికేమైనా గుర్తింపుంటూవస్తే పల్లెల్లో రావలి; కానీ మండలాధీశులు పల్లెం పొలిమేర చూడడానికే భయపడిపోతున్నారు.

అంతదూరంపోతే పల్లె ప్రజలు చుట్టుముట్టారు; రోడ్డువేయాలని, నీళ్ళు లేవని అడుగుతారు. వారి కోర్కెలు తీర్చే అవకాశం, అందుబాటు నిధులులేవు. మొదట మొదట అందమైన హామీలు గుప్పించి వస్తుండినారు నిజానికి అవన్నీ అసత్యాలేనని అర్థమైపోయింది. ఇప్పుడు ఏది చెప్పినా వారు నమ్మేటట్టులేరు. ఇచ్చిన హామీ ఒక్కటైనా నెరవేరిస్తేకదా, ఎవరికైనా నమ్మకం కల్గేది?

ఎన్టీ రామారావు విశ్వామిత్రుడి త్రిశంకుస్వర్గంలాగా ఏదో ఆవేశంలో మండలాలను సృష్టించారు, తన సొమ్మేమి పోయినట్లు ఎన్నికలు జరిపించారు; ఆ తర్వాత వాటిసంగతే మర్చిపోయారు. ఏ ప్రజాస్వామ్య హితం కోసం మండల రాజ్యాంగ విధానం ప్రవేశ పెట్టబడిందో, అది నెరవేరకపోవటమేగాక, పంచాయితీల పరిపాలన ప్రజలకు మరింత దూరమైపోయింది. అధ్యక్షులకు పదవులివ్వడాన్ని తప్ప మరెందుకూ కొరగాని దండగమారిన పథకమైపోయింది.

> పంచాయతి
> మండలాలకు
> నిధులు లేవు,
> విధులు లేవు;
> రెవిన్యూ మండలా
> లలో అవినీతి
> ఆకాశమంత ఎత్తుకు
> పెరిగిపోతూంది!

జిల్లాలో 46 మండలాలున్నాయి. పాత సమితుల స్థానంలో ఏర్పడినవాటికి తప్ప ఆక్కినవాటికి ఈనాటికీ స్వంత భవనాలు కూడా లేవు. ఇరుకు అద్దెకొంపలలో తలదాచుకుంటున్నారు. తగిన ఫర్నిచరులేదు; కొందరు అధ్యక్షులు తమ ఇండ్లనుండి స్వంతకుర్చీతెచ్చి వేసుకుంటున్న సంఘటనలూ వున్నాయి. అధికభాగం మండలాలకు పూర్తిస్థాయి ఎం డి ఓ లు కూడాలేరు. పశువుల డాక్టర్లను, వ్యవసాయ అధికార్లను తాత్కాలికంగా నియమించి సర్దుకొని వస్తున్నారు. వారికి తమ స్వంతశాఖ పనిచేయడానికి తీరికుండదు; మండల నిర్వహణ చేతకాదు. ఉభయభ్రష్టత్వం పట్టిపోతున్నారు.

జిల్లాపరిషత్‌నుంచి మండలాలకు చిల్లిగవ్వ నిధులు రావడంలేదు. స్వంత నిధులంటూ ఏవీ లేవు. డి ఆర్ డి ఎ, హౌసింగ్ తదితర పథకాలు మండలాధ్యక్షుతో సంబంధం లేకుండానే జరిగిపోతుంటాయి. ఫలితంగా మండలంలోని ఇంజనీరింగు సూపర్‌వైజర్లు, పలువురు విస్తరణాధికార్లు, గుమాస్తాలు చేసేపనిలేక గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంటున్నారు. నిధులు లేనప్పుడు విధులేముంటాయి?

ఎన్నో ఆశలతో, ఊహలతో ఎన్నికల్లో గెల్చిన ప్రజాప్రతినిధులు చేయడానికి ఏపనీలేక, అడిగేవారికి సమాధానం చెప్పలేక సతమతమైపోతున్నారు. జి.ప్రజ ఛేర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డికూడా అలర్థాలతో వచ్చేవారిని మభ్యపరిచేకంటే, ఆరునెలలపాటు సెలవుపెట్టి వెళ్ళిపోవడం ఉత్తమమన్పిస్తున్నదని అన్నారట. ఎంత విరక్తి కల్గకుంటే, అన్ని లక్షలు పెట్టి గెల్చుకున్న పదవినుండి దూరంగా పారిపోవాలనుకుంటాడు చెప్పండి?

ఇంకొకప్రక్క రెవిన్యూ మండలాలు అవినీతికి నిలయాలుగా మారిపోతున్నాయి. ఎం ఆర్ ఓ లకు పూర్వపు తాలూకాఫీసు

—కొరవ 10వ పేజీలో

## పినాకినీ తీరం

### అంటరానివాణ్ణిగా ఎవరు చేశారు?

గతానుభవం ఒకటి నాకు గుర్తుకు వస్తున్నది. నావద్ద ఒక సేద్యగాడు; హరిజనుడు; నాలుగక్షరాలు చదువుకున్నవాడు; మంచి తెలివిగలవాడు; ఎవరివద్ద ఎలామాట్లాడాలనో, ఎవరిని ఎలామెప్పించి పనిచేసుకోవాలనో, ఎవరికోపాన్ని ఎట్లా చల్లార్చాలో... ఈమెళకువలన్నీ తెలిసిన మేధావి; నేర్పరి అతన్ని. అతని మాటలను చూస్తే హరిజనుడనుకోరు; సవర్ణ కుటుంబీకుడనుకొంటారు; అటువంటిసభ్యతసంస్కారాలుకూడా వున్నాయి అతనికి. అతను హరిజనుడు; కాని క్రిస్టియన్‌ను పెండ్లి చేసుకున్నాడు. క్రిస్మస్ పండుగ జరుపుకుంటాడు; హిందువుల పండగలనూ అనుసరిస్తాడు. క్రిస్టియన్ ప్రచారకులను పిలిపించి గౌరవిస్తాడు; తనకూతుళ్ళందరినీ తన బంధువులైన హరిజన యువకులకే ఇచ్చి పెండ్లిచేస్తాడు.

అటువంటి లౌకికుడైన వ్యక్తిని మా లోగిలిలో ఇల్లువేసిస్తాను వుండమంటే; సరే నన్నాడు; కొన్ని రోజులు వుండినాడు కూడా. కాని తర్వాత వున్నట్లుండి కాపురం హరిజనవాడకు మార్చాడు. ఏమిరాఅంటే, మాకు ఇక్కడ నీళ్ళలోని చేపను బయట వేసినట్లుంది; హరిజనవాడలో అయితే అలాజాలంగా హాయిగావుంటుందని అక్కడకు పోయాము అన్నాడు. మనము, మన వాతావరణము అతనికి సరిపడలేదు; మన కంటే హరిజనులమధ్య వుండడం, హరిజనుల పొత్తే అతను కోరుకున్నాడు. తమకై తాము దూరంగాపోయే ఇటువంటి వారిని ఎవరు సంస్కరించగలుగుతాడు? అటువంటివాళ్ళు తమను అంటరానివాళ్లుగా దూరంగా వుంచుతున్నారని అరోపిస్తే ఎవరని ఏమి జవాబుచెప్పగలుగుతాడు?

''కాంగ్రెసును బాగుపరచాలనుకునేవాళ్లే మమ్మల్ని ఎందుకో అంటరానివాళ్లుగా చూస్తున్నారు...'' అంటూ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 12 తేది దక్కిలి సభలో వెలిబుచ్చిన నిర్వేదాన్ని పత్రికలలో చదివిన తర్వాత నాకు పైన వివరించిన మా సేద్యగాని వుదంతం గుర్తుకువచ్చింది. 'ఈనాడు' (14 తేది) పత్రికలో ప్రకటితమైన ఆయన వుపన్యాసంలోని మరికొన్ని మాటలివి: ''మేమేం పాపం చేశాం, మేమెలాంటి పదవులను ఆశించడంలేదు, ఎలాంటి షరతులు లేకుండా విలీనం కావడానికి సిద్ధంగావున్నాము. రాజీవ్‌గాంధీ ఆదేశిస్తేనే ఎం. పి. గాగాని, ఎమ్మెల్యేగాగాని పోటీ చేస్తాను. లేకపోతే కాంగ్రెస్ ప్రచారం కోసమే పనిచేస్తాను.''

'మమ్మల్ని' అంటున్నారు శీనయ్య. ఇది తననొక్కడిని వుద్దేశించి ప్రయోగించుకున్న 'రాయల్‌వుయ్'పదమా?లేక తమ ఇలాగా వారందరూ అని భావమా? మొదటి సంగతి -తనకైతాను ఒకటికి రెండుసార్లు కాంగ్రెసును అంటరానిదాన్నిచేసి, పరమ పవిత్రులను కౌగలించుకొని వారితో కాపురం చేశాడుకాని, ఆయన్ను ఏ కాంగ్రెస్‌వాడి అంటరానివాణ్ణిగా చూడాడు, చెప్పండి? తాను ఏ జనార్ధనరెడ్డి మూలాన కాంగ్రెస్‌నుండి బయటకు పోయానని చెప్పుకున్నాడో, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమింపబడిన అదే జనార్ధనరెడ్డిని తాను అభినందించాడు, ఆయనతో సహక

—కొరవ 8వ పేజీలో


## •• సంస్మరణ



జననం : 10-3-1915

మరణం : 1-11-1987

మా అభ్యున్నతికి కృషిచేసిన పూజ్యుడు
మా ఇంటి ఆశాజ్యోతి

**కళాపీఠి రామయ్యగారు**

(ఎలక్ట్రిక్ రామయ్య-రామా ఎలక్ట్రికల్ వర్క్సు)
స్వర్గస్థులై సంవత్సరం గడిచింది,
వారిని సంస్మరిస్తూ వారి

**ప్రథమ వర్ధంతి**

**19-11-88** తేది నెల్లూరు చాకలి వీధిలో
మా స్వగృహమున జరుగును.

కె. జయలక్ష్మి (భార్య)

కె. గౌరీనాథ్ (కుమారుడు). కె. గీత (కోడలు). కె. శ్రీనివాస్ (కుమారుడు)

— కుమార్తెలు - అల్లుళ్ళు —

వి. ఇందిర, వి. కోదండాచారి　కె. సరోజ, కె. వెంకయ్య
ఎస్. రేవతి, ఎస్. ప్రకాశ్　టి. లీల, టి. త్యాగరాజన్
వి. జయ, వి. వీరభద్రయ్య　కె. నిర్మల, (కుమార్తె)

మరియు మనుమలు, మనుమరాండ్రు.

## నెల్లూరు రచ్చబల్లు
### విమర్శకుడు

### కరువు మంత్రి

దశాబ్దాల కరువై పోయిన నెల్లూరుజిల్లా కరువు మంత్రి శ్రీ సి. రామచంద్రయ్య 15 తేది నెల్లూరువచ్చిపోయారు. అభివృద్ధి కార్యక్రమాలు సరిగా అమలు జరగడం లేదని అసంతృప్తి వ్యక్తంచేసి పోయారట ఆయన. నిధులు లేకుండా అభివృద్ధి ఏమిటన్న విషయం ఆయనకు తెలియదా?

### రాజకీయ ఖండనలు

పిసిసి ప్రెసిడెంటు శ్రీ జనార్దనరెడ్డికి శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి కుమారుడు శ్రీ హరనాథరెడ్డి టెలిఫోనులో అభినందనలు తెలిపాడన్న గతవారం మా వార్త నిరాధారమైనదని హరనాథరెడ్డి ఖండిస్తున్నారు. మాకు ఆ వార్త చెప్పినవారు విశ్వాసపాత్రులు కాదు; కాని పొరపాటైన ఆ వార్తను ఆయన నమ్మివుంటారు; మాకు చెప్పివుంటారు. ఈ పొరపాటుకు మా విచారాన్ని వ్యక్తంచేస్తున్నాము. అయినా, కష్టమైనా సందర్భం వచ్చినపుడు అభినందించడం సంస్కారమవుతుంది; తప్పుకాదే!

కాని ఇది కమ్యూనిస్టు పూర్వోక్తపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారమని, తన తండ్రి అభ్యున్నతికి కొందరు అవరోధం కల్గిస్తున్నారని హరనాధరెడ్డి అంటున్నారు. అది పొరపాటు; చంద్రశేఖరరెడ్డికి ఒకరు చెరుపుచెయ్యవలసిన అవసరం లేదు; తనచేతిన తానే చెయ్యిపెట్టుకోగల సమర్థుడాయన!

శ్రీ ప్రసన్నకుమారరెడ్డి నుండి ఇటువంటి ఖండనేమీ రాలేదు. శ్రీనివాసులురెడ్డి బృందంలోని ఎం. పి. శ్రీ పుచ్చలపల్లి పెంచలయ్య జనార్దనరెడ్డిని స్వయంగా కలుసుకొని అభినందించి, అధ్యక్షుడుగా ఆయన నియామకానికి సంతోషం వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

ఇక కాంగ్రెస్ మిత్రుని ఆక్షేపణ ఒకటి. గతవారం జనార్దనరెడ్డి తిరుపతి సందర్శనం రిపోర్టులో- "నెల్లూరు ఎమ్మెల్యేలు కె. వి. సుబ్బారెడ్డి, డాక్టర్ సుందరరామరెడ్డి విమానాశ్రయం గేటుదగ్గరేకాపు కాచి అందరికంటే ముందు తమ మాలలు వేశారు" అన్నమాటలు శ్రీ గూడూరు భాస్కరరామరెడ్డికి అభ్యంతరకరంగా తోచాయి. భాస్కరరామరెడ్డి అభ్యంతరమంటే అది సుబ్బారెడ్డిగారి అభ్యంతరంగానే పరిగణించవచ్చు. సుబ్బారెడ్డిగారు అందరికంటే ముందు పూలమాలవేశారని; అదేకాదు ఆదమా కలిసిపోవలసిన సమయంలో ఒకటవది బ్యాళ్ళల సమయంలో వారిని భాస్కరరామరెడ్డి అన్నారు. కోపలు వుండాలి కొరుకును కంటానంటే వద్దనే వారెవ్వరు అర్థ వుంటుందా? మా అభిమత మా జిల్లాలో కాంగ్రెస్ వాదులందరూ సమైక్యంగా వుండాలనేదే; వదద్వేష్యం ఏ కోశానాలేదు. వార్తాకథనాలు చూసినప్పుడు ఎవరి ఆలోచనలకు తగినట్లే అనుభూతులపై ఆధారపడివుంటాయి. మనసులు నిర్మలంగా వుంటే పత్రికావార్తలు దానికి ఏ విధంగానూ భంగం కల్గించలేవు.

### సేవాదళ్ ఆఫీసరు

జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆఫీసరుగా స్వర్గీయ వెంకట్ నాయుడు స్థానంలో ఇంజనీరింగ్ విద్యార్థి శ్రీ బి. భవాని నాగేంద్రప్రసాద్ నియమింపబడినాడట.

విద్యావంతుడు నియమింపబడడం సంతోషమేగాని, నాగేంద్రప్రసాద్ బెంగుళూరులో ఇంజనీరింగు చదువుకుంటాడా, నెల్లూరులో సేవాదళ్ కార్యక్రమాల్లో పాల్గొంటాడా చెప్పండి?

### ఫాతిమా కేసులో తీర్పు 29 తేది!

జిల్లాలో సంచలనం సృష్టిస్తున్న ఫాతిమాకేసులో డిఫెన్సు, ప్రాసిక్యూషన్ వాదనలు 15 తేదితో ముగిశాయి. డిఫెన్సు న్యాయవాదులు ముగ్గురూ-అనంతరామయ్య, రంగనాథం, కృష్ణప్రసాద్-చాలా తీవ్రమైన వాదాలుచేశారు. ఫాతిమా అసలు బషీర్‌హత్య జరిగినరోజు నెల్లూరులోనే లేదని, ఆమెకుమార్తె మలికాబేగం చెప్పిన సాక్ష్యంకూడా కల్పితమేనని వీరు వాదించారు. అయితే ఫాతిమా, వెంకటేశ్వరప్రసాదాది నిందితులు బషీర్‌కు వున్న ఆస్తిపాస్తులను చేజిక్కించుకోడానికి ఈ హత్యకు పాల్పడ్డారని పిపి శ్రీ కె. వి. రమణయ్య బల్లగుద్ది మరీవాదించారు.

ఉభయపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి శ్రీ ఎస్. జయరామరెడ్డి తీర్పు కోసం కేసును 29 తేదికి వాయిదావేశారు.

### పేడూరు హత్యకేసు త్రోసివేత

తోటపల్లిగూడూరు మండలం పేడూరు గ్రామంలో జరిగిన హత్యకేసులో, ముద్దాయిలు 14 మంది నిర్దోషులని భావిస్తూ జిల్లాన్యాయమూర్తి శ్రీ ఎస్. జయరామరెడ్డి తీర్పుచెప్పారు. కేసు త్రోసివేశారు.

1985 సంవత్సరం జనవరి 21 తేది జరిగిందీహత్య. చేవళ్ళ దశరథరామరెడ్డి వర్గానికి చెందిన ముద్దినేని వెంకయ్యను, తిక్కవరపు శివకోటారెడ్డి వర్గానికి చెందిన 14 మంది కలిసి చంపారని ప్రాసిక్యూషన్ నేరారోపణ. అయితే తగిన సాక్ష్యాధారాలు లేవని కేసును న్యాయమూర్తి కొట్టివేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా పి పి శ్రీ కె. వి. రమణయ్య, ముద్దాయిలపక్షంగా శ్రీ సి. రామకృష్ణ, బి. వి. రమణారెడ్డి, పి. వి. శేషారెడ్డి, ఎ. టి. ఆర్. రత్నాకర్‌లు వాదించారు.

### నెలిట

కలర్ ఫోటోలను డెవలప్‌చేసి, ప్రింట్ చేసేందుకు అత్యాధునిక కంప్యూటర్ పరికరాలతో నెల్లూరులో పొగతోటలో కలర్ ల్యాబ్ ఒకటి నెలకొల్పారు. పేరు-నెలిట; నెల్లూరు, ఇటలీలలోని తొలి అక్షరాల కలయిక అట ఈ వింతపేరు.

ప్రారంభం డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి; ఆయన హస్తవాసి మహిమతో మంచి వ్యాపారాభివృద్ధి కల్గుతుందని ఆశిస్తాము.

### మరణం

స్వర్గీయ కూకటి కోదండరామరెడ్డి ఏకైక పుత్రుడు, శ్రీ జక్కా వెంకట సుబ్బారెడ్డి అల్లుడు శ్రీ కె. పి. రెడ్డి (44) అస్వస్థతవల్ల 16 తేది మద్రాసులో మరణించారు. ఆయనకు సంతానంలేదు; భార్య, ఇద్దరు అక్కచెల్లెళ్ళు వున్నారు.

సంపద, చదువు, మంచి మనసు కలిగిన కె. పి. రెడ్డి జీవితం మూడుపూలు ఆరుకాయలుగా వుజ్వలంగా ప్రకాశించవలసింది. కాని స్వయంకృతం - నిరర్థకంగా అర్థాంతరంగా అదిపోవడం విచారకరం.

ఆయన ఆప్తబంధువులకు; ముఖ్యంగా ఆయనకు సన్నిహితంగా వుండిన అక్కగారైన శ్రీమతి ఇందిరమ్మ, గోపాలకృష్ణారెడ్డిగారలకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

### నీటిమట్టం

సోమశిల (14తేది)

| | |
|---|---|
| 11.32 టి. ఎం. సి. | (272 అ) |
| కండలేరు విడుదల | 1950 క్యూ. |
| కనిగిరి రిజర్వాయరు | 20.40 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 7.75 అ. |
| నెల్లూరు చెరువు | 13.05 అ. |

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు | పుట్టి | 2600.00 |
| ఐ. ఆర్. 20 | | 2500.00 |
| సన్నాలు | | 2400.00 |
| మొలగొలుకు బియ్యం (70కి) | | 380.00 |
| బంగారు సవరు (8 గ్రా) | | 2860.00 |
| వెండి 10 గ్రా. | | 65.00 |


రు.10/-లకే టీవి మరియు
5000/- నగదు బహుమతి
వివరములకు : ఫోన్ : 3330
ప్రియ ఏజన్సీస్
కోంపల్లి కాంప్లెక్స్,
స్టోన్‌హౌస్‌పేట,
నెల్లూరు-524 002




కొట్టు అమ్మబడును
నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట, పప్పుల వీధిలో డోర్ నం. 5/69 లో మడూరు 2400 చ. అ. స్థలంలో కట్టబడి, ప్రస్తుతం పెంచేటి వెంకటేశయ్య & కంపెనీ వున్న రూములో నా వాటాకు ⅓ భాగం అమ్మబడును. వివరాలకు అదే అడ్రస్‌లో
పోకూరి సుబ్బరాయుడు
గారిని సంప్రదించండి.



A POWERFUL ADVANTAGE TO NELLORIANS

NICCO Crompton Greaves LIMITED




Batteries for Cars Including Maruti Vans, Zeeps, Lorries, Buses, Tractors
Two Wheelers Including Yezdi, Hero Honda etc, are Available at
Most Competetive Prices.

TWO YEARS WARRANTY WHICH NO OTHER COMPANY IS OFFERING

READY STOCK AVAILABILITY AND EXCELLENT SERVICE

AUTHORISED DEALERS
Sravya Enterprises
(Power Packed Batteries Sales and Service Station)
16/1014: Pogathota, Nellore-524 001

Also Dealers for Standard Air Coolers and Standard Washing Machines.

తీసిన సినిమాలు కొనేదిక్కు లేదు; కొన్నా వాటిని ప్రేక్షకులు చూడడంలేదు; నటీనటులు రేట్లుతగ్గించడంలేదు; ఎందరో నిర్మాతలు నెత్తిన కొంగేసుకుని పోతున్నారు; అయినా...

# కొత్తవారువస్తూనేవున్నారు చేటుకాలం తెస్తూన్నారు!

ఈ ఏడు జనవరి నుంచి అక్టోబర్ లోగా దాదాపు 70 స్ట్రెయిట్ చిత్రాలు విడుదలయ్యాయి. వీటిల్లో ఎన్ని విజయవంతమయ్యాయో, ఎన్ని నిర్మాతకు వాలుగ డబ్బులు మిగిల్చాయో ఆలోచిస్తే గుండె తరుక్కుపోతుంది. చిత్రనిర్మాణరంగంలో ఇన్ని చేదు అనుభవాలు ఎదురవుతున్నా ఎవరూ సినిమాలు తీయడం మానలేదు. పైగా ఎప్పటికప్పుడు కొత్త నిర్మాతలు రంగంలోకి ప్రవేశిస్తున్నారు. వ్యవసాయంలోగాని, మరే వ్యాపారంలోనైనాగాని కాస్త లాభాలొస్తే ఓ నలుగురు కలిసి నాలుగు యాభైలు వేసుకుని, రెండు లక్షలతో మద్రాసు చేరుకుంటున్నారు. వీరికి ఏదెబ్బ తిన్న నిర్మాతో, మరొకరో తారసపడతారు. అతనికి ఏదో వాటా ఇచ్చి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ అనో, ప్రొడక్షన్ డిజైనర్ అనో పదవి అంటగట్టి, అతనేలాచెప్తే, అలా వింటారు. అతని దృష్టంతా పోయిన తన డబ్బులు ఎలా రాబట్టుకోవాలనే తప్ప-వీళ్ళ సినిమా బాగా రావాలనే ధ్యాస వుండదు. అందుకని తనకిష్టమైన హీరో హీరోయిన్లకు, ఇతర టెక్నీషియన్లకు అడ్వాన్సులు చెల్లించమంటాడు. దాంతో తెచ్చిన డబ్బు అయిపోతే; ఆ నలుగురు నిర్మాతలూ వాళ్ళఊళ్ళోని కొంపో, గోడో అమ్మి, ఆ డబ్బుతో చిత్రాన్ని ఎలాగోలాగ పూర్తి చేస్తారు. ఇలా కొత్తనిర్మాతలు రానురాను ఎక్కువవుతున్నారు. అయితే, ఈ దామాషాలో కొనుగోలుదార్ల సంఖ్య పెరగడంలేదు. అందుకే ఎన్నో చిత్రాలు

> **మళ్లీ స్లంప్ వచ్చేస్తుంది!**

విడుదలకు నోచుకోకుండా మూలపడి మూలుగుతున్నాయి. కొందరికి ఏదోఒక రేటుకి సినిమాను అమ్ముకొని బయటపడదాం అనే ఆరాటం మొదలైంది. పెట్టుబడి డబ్బు ఎంతదక్కినా అదే పదివేలు అనుకుంటున్నారు. ఇంత దెబ్బతిన్నా బుద్ధి తెచ్చుకొని ఊరికి తిరిగివెళ్ళకుండా ఈ నలుగురు భాగస్తులూ కొత్తగా నాలుగు కంపెనీలు విడివిడిగా లేవదీస్తున్నారు. ఇలా సినిమాకంపెనీలు ఎన్ని ఎక్కువైతే నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అంత మంచిది. ఈ రంగంలో అదృష్టవంతులు వీరే!

చిత్రనిర్మాణ వ్యయాన్ని అరికట్టడం ఎవరితరమూకాదు. ఆమధ్య కొందరు నిర్మాతలు సమావేశమై, ఏవేవో నిబంధనలను ప్రవేశపెట్టారు. వాటిని అమలు చేయగలిగారా? పేపర్ పబ్లిసిటీ విషయం తీసుకుందాం. పూర్తిపేజీ ప్రకటనలను నిషేధించి, పావుపేజీ మాత్రమే ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీనిని ఎంతవరకు పాటించారు? కొద్దికాలానికే మళ్ళీ పూర్తిపేజీ ప్రకటనలు-అందునా మల్టీకలర్ తో వెలువడుతున్నాయికదా? నిర్మాతలలో ఐక్యతలేకపోవడంవల్లేకదా ఇతరుల డామినేషన్ ఎక్కువైంది!

ఇక కొనుగోలుదారుల విషయం తీసుకుందాం. హీరోల ఇమేజ్ లను దృష్టిలో వుంచుకొని గుడ్డిగాసినిమాలనుకొన్న బయ్యర్లకు ఆయాసినిమాలుబాక్సాఫీస్ దగ్గరపల్టీలు కొట్టడంతో వాళ్ళ అంచనాలు తల్లక్రిందులైనందుకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. వారానికి నాలుగు సినిమాలు విడుదలవుతున్నప్పుడు అన్ని సినిమాలుచూసే స్తోమత ఎంతమందికివుందని కొనుగోలుదార్లు ఆలస్యంగా గుర్తించారు. అందుకే మళ్ళీ స్లంప్ రాబోతుంది!

### "దీపావళి" కి చిత్రాల హడావిడి తగ్గింది

సాధారణంగా దీపావళి పండుగ సందర్భంలో మూడు నాలుగు చిత్రాలు విడుదలయ్యేవి. ఈ మారు ఆ హడావిడి లేదు. చాలామంది తొందరపడి రీళ్ళుచుట్టేసి సినిమాలను పూర్తి చేశారేగాని, కొనుగోలుదారులు రాకపోవడంతో నిరాశ చెందారు. కొనుగోలుదారులువచ్చినా నిర్మాతలుచెప్పే రేటుకి ఒప్పుకునేలాలేరు. ఎంత కొమ్ములు తిరిగిన హీరో నటించిన చిత్రమైనా రెండో వారానికే కలెక్షన్లు తగ్గుతున్నాయని కొనుగోలుదారుల గోడు. మేమేం చేస్తాం, మేం భారీగాతీశాం. అంచేత వ్యయం ఎక్కువైందని నిర్మాతల మొర! ఇదీ పరిస్థితి. ఈ అదనుచూసి కొందరు డబ్బింగ్ చిత్రాలను విడుదలచేశారు. వాటిల్లో కాస్తోకూస్తో వినూత్నత్వం ఉన్నందున అంతో ఇంతో డబ్బుచేసుకుంటున్నాయి. ★



'ఆజాదశతృవు' కృష్ణ.

## విశ్వామిత్ర ఎవరుతీస్తారు- ఎన్టీఆరా? కృష్ణంరాజా?

"అల్లూరి సీతారామరాజు కథ" ను ఎన్. టి. ఆర్. తీస్తాతీస్తానంటూ కాలయాపన చేస్తూండేసరికి పట్టుకున్న హీరో కృష్ణ ఆ అమరవీరుని కథను అద్భుతంగా తెరకెక్కించి, సంచలనం సృష్టించాడు. "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రం విషయంలో కూడా అదే జరుగుతుందేమో! కృష్ణంరాజువద్ద ఆ స్క్రిప్టు సిద్ధంగావుంది. ఎంతో పకడ్బందీగా తయారైన స్క్రిప్టు కృష్ణంరాజు తీయాలేగాని, తీస్తే సూపర్ హిట్ అయితీరుతుందని పరిశ్రమలో చాలామంది అభిప్రాయం. ఎన్. టి. ఆర్. తానూతీయక, ఇతరులనూ తీయనీయకపోతే ఎంతకాలమని ఎవరైనా ఓపిక పడ్తారు?

విశ్వద్దరూ తీయకపోతే గపచిపగా స్క్రిప్టు సిద్ధంచేసుకొనివున్న మరోనిర్మాత మాత్రం రంగంలోకి దూకడం ఖాయం.


## మద్రాసులో నెల్లూరు భోజనం

రైల్వేస్టేషన్, బస్టాండులకు, హైకోర్టుకు అతిదగ్గరలో రుచికరమైన ఆంధ్రా మాంసాహార భోజనం-

మీరు మద్రాసువస్తే-

నేరుగా మా హోటల్ కు రండి!

మీ ఇంటి రుచులను మరిపిస్తాం!

ఒకపర్యాయం వస్తే మరలా మరలా "నర్తకి" కే రావాలంటారు!

**హోటల్ నర్తకి (A/C)**

వెజిటేరియన్ & నాన్ వెజిటేరియన్ రెస్టారెంట్

146, బ్రాడ్వే, (లోన్ స్క్వేర్,)

మద్రాసు-600 108.

With best wishes : D.C. S. R, & Bros.


## ఇది తారల పుత్రుళ్ళ సీజన్

ఆమధ్య పెళ్ళిళ్ళ వార్తలు. ఇప్పుడు పురుళ్ళ వార్తలు. జయచిత్ర ఒక మగశిశువును ప్రసవించింది. నెల్లూరీయుడు ఎం.ఎస్. గోపీనాథ్ పుత్రుడు హీరో సురేష్ ఓ అబ్బాయికి తండ్రి అయ్యాడు. వై. విజయ గర్భవతి. ఆమె విశ్రాంతి తీసుకునే సమయంలో ఆమె ఛాన్సులు కొట్టెయ్యాలని మరికొందరు తారల తాపత్రయం.


**దుగార్**

**ఇన్వెస్టుమెంట్సు లిమిటెడ్**

805, మౌంట్ రోడ్డు, మద్రాసు-600 002

- మొదటి అంతస్తు **17/115** ట్రంక్ రోడ్ నెల్లూరు-**524 001** ఫోన్ : **7576**
- దుగార్ హౌస్, **8/85** రాజవీధి-గూడూరు ఫోన్ : **330**

హైర్ పర్చేజ్ అండ్ లీజ్ ఫైనాన్స్-పబ్లిక్ డిపాజిట్లు


**70** సంవత్సరాలుగా నమ్మకమే పునాదిగాను ఇదేవ్యాపారంలో అనుభవంగలవారిచే నడుపబడుచున్న సంస్థ గత నాల్గు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం **25%** డివిడెండ్ చెల్లిస్తున్న సంస్థ.

స్పెషల్ డిపాజిట్ మాసం

**17-10-88 నుండి 30-11-88 వరకు**

పొడిగించబడింది.

మా బ్రాంచీలు : బెంగుళూరు, కోయంబత్తూరు, ఢిల్లీ, ఎర్నాకులం, పాండిచ్చేరి, సేలం, సికింద్రాబాద్, తిరునల్వేలి, విజయవాడ, విశాఖపట్నం.



మీకు మరింత మెరుగైన సేవలకోసం పై బ్రాంచిలలో ఏ బ్రాంచికైనా ఫోన్ చేయండి. మా ప్రతినిధి మీ ఇంటికివచ్చి డిపాజిట్ స్వీకరిస్తారు.

మీ నమ్మకమే మా పురోభివృద్ధి-మీ సేవే మా కర్తవ్యం

# జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

సభకు జిల్లాగ్రంథాలయ సంస్థాధ్యక్షులు శ్రీ పి. వెంకటరావు, శ్రీ యం. ఎ. లోకసింగ్ పాల్గొన్నారు.

### ముత్తుకూరు స్కూలులో బాలల దినోత్సవం

ముత్తుకూరు మండల ప్రాథమిక పాఠశాలల్లో 14 తేది నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరిగింది. బాలల ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు ముత్తుకూరు గ్రామ సర్పంచ్ శ్రీ కాకుటూరు దయాకరరెడ్డి బహుమతి ప్రదానం చేశారు. మండల విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. మహమూద్ తదితరులు ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. టి. లోకసింగ్ వందనసమర్పణ చేశారు.

### స్త్రీ ఆత్మహత్య

కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామం సెంటరు వద్ద 18 తేది నాగలక్ష్మమ్మ (19) అనే వివాహిత స్త్రీ తన శరీరంపైన కిరోసిన్ పోసుకుని నిప్పంటించు కోవడంవల్ల వెంటనే మరణించింది. నాగలక్ష్మమ్మకు వివాహం ఇటీవలే జరిగిందట. భార్యాభర్తల మధ్య వున్న మనస్పర్థలే ఈ చావుకు కారణమంటున్నారు.

### కోవూరు స్టేట్ బ్యాంక్

కోవూరు, కొత్తూరు రోడ్ లో వున్న భారతీయ స్టేట్ బ్యాంక్ (వ్యవసాయాభివృద్ధి బ్యాంక్) శాఖ 15 తేది మధ్యాహ్నం స్థానిక మెయిన్ రోడ్ లో గల జి.తే.ం.ద్ర మార్కెటింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్థులోకి మార్చబడింది. ఈ సందర్భంగా జరిగిన సభలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. కందస్వామి ప్రారంభోత్సవం జరిపారు. రిజిస్ట్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ బందా మాధవరావు అధ్యక్షతవహించారు. రీజనల్ మేనేజర్ శ్రీ పి. ఎల్. ఎన్. రావ్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్రాంచి మేనేజర్ శ్రీ ఆర్. గోవిందరావు తదితరులు ప్రసంగించారు. ఈనూతనభవనం మంచి సెంటర్లో వున్నందు వల్ల ఖాతాదారులందరికీ చాలా సౌకర్యంగా వుంది. బ్రాంచి మేనేజర్ శ్రీ ఆర్. గోవిందరావు, ఫీల్డాఫీసర్ శ్రీ కృష్ణారాయి, హెడ్ క్యాషియర్ శ్రీ వేణుగోపాల్ తదితర బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులను గౌరవిస్తూ, వారి అవసరాలను తీర్చేందుకు సాయపడుతున్న విధానం ప్రశంసనీయం.

### పామోలిన్ ఆయిల్ సప్లయిలో అవకతవకలు

కావలిలో గత సెప్టెంబరునెల వరకు చౌకడిపోలద్వారా ప్రతి నెల పామోలిన్ ఆయిల్ ను ఆకుపచ్చ కార్డు గలవారికి రు 16-60 పైసలు వంతున ఒక కిలో, పసుపుపచ్చకార్డు గలవారికి రెండు కిలోలు డబ్బాలోను డీలర్లు సప్లయి చేస్తుండేవారు. ఇపుడు అక్టోబరునెల నుండి కిలో ఆయిల్ డబ్బాలను మాత్రం సరఫరాచేస్తూ, వాటిని వినియోగదారులకు ఇవ్వవలసిందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందట. అయితే డబ్బాపైన రు 17-00 ఖరీదు వుందే, దాన్ని రు 19-50 లకు అమ్మమని డీలర్లను ఆదేశించి, విడిగా పామోలిన్ ఆయిల్ సప్లయి చేయడం మానేసిందట ప్రభుత్వం. బజారులో వేరుశనగ నూనె కిలో రు 18-20 లకు అమ్మబడుతున్నందు వల్ల, చౌకడిపోలలో రు 19-50 లు పెట్టి కొనేందుకు వినియోగదారు లెవ్వరూ ముందుకురాకపోవడంతో, డీలర్లు పామోలిన్ ఆయిల్ తీసుకరావడం మానివేశారట. బజారుధరకంటే ఎక్కువధరకు చౌకడిపోల ద్వారా అమ్మించాల్సిందిపోయి ఎక్కువ ధరకు అమ్మిస్తే ఎవరుకొంటారు? ముఖ్యంగా పేదవర్గాలవారికి పామోలిన్ ఆయిల్ దొరకనందువల్ల బాధపడుతున్నారు. వెంటనే మామూలుప్రకారం అతితక్కువ ధరకు విడిగా పామోలిన్ ఆయిల్ సరఫరా చెయ్యించాలని కావలి పేదవర్గాలవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### కావలి లాయరు ఇంట్లో దోపిడి

కావలిలో 6 తేది రాత్రి 3 గంటల ప్రాంతంలో జనతాపేటలోని లాయరు శ్రీ వి. హనుమంతరావు ఇంట్లో భయంకరమైన దోపిడీ జరిగింది. తలుపులు కిటికీలు బిగించి, జోరుగా వర్షంపడుతున్నప్పుడు ఏడుమంది అజ్ఞాతవ్యక్తులు హనుమంతరావుగారిఇంట్లో గునపాలతో ప్రవేశించి, వాకిటిగదిలోపడుకునివున్న అయన్ను బంధించి తలుపు తట్టారట. లోపల పడుకునివున్న రాధాకృష్ణ (26) అనే యువకుడు తలుపు తీయగా, వెంటనే దుండగులు లోపలికి ప్రవేశించి, ఆయుధాలతో చంపుతామని బెదిరించి, మహిళలచేతనే వారి మెడల్లోని దండలు, చేతిగాజులు, చెవికమ్మలు తాళిగరాలు మొత్తం సుమారు 20 సవర్ల బంగారు నగలు, బీరువాలోని పదివేలనువందల రూపాయల రొక్కం అపహరించుకొని రాధాకృష్ణను గునపంతో గాయపరచి వాకిటిగుండా బయటికిలువ గొళ్ళెంపెట్టి వెళ్ళిపోయారట.

ఈవిషయం ఎవరికైనాచెప్తే వారిని సర్వనాశనం చేస్తామనికూడా బెదిరించారట. వీరంతా పాతికేళ్ళలోపు యువకులేనట. పాంటు, షర్టు ధరించి వున్నారట. ఒక వ్యక్తిమాత్రం ముసుగు ధరించి వుండినాడట. అందరి చేతుల్లో ఇనుప గునపాలు వుండినవట. అందరూ శుభ్రంగా తెలుగులోనే మాట్లాడుతుండినారట. వారువెళ్ళిన అరగంటవరకు యింట్లోవారికి నోట మాటరాలేదట.

ఆ రాత్రే ఈ దుండగులు మరి రెండు చోట్ల దోచుకోడానికి ప్రయత్నించి విఫలులయ్యారని అనుకుంటున్నారు. ఈ దొంగతనం జరిగిన ఇంటికి వెనుకవైపు వీధిలోనే డి. ఎస్. పి. నివాసంకూడా వుంది. అయినప్పటికీ ఈ ఘోరమైనదోపిడీ జరగడంతో ప్రజలు భయభ్రాంతులైనారు. పోలీస్ కేసు రిజిస్టరుచేసి విచారణ జరుపుతున్నది.

### వేదాయపాళెం స్టేట్ బ్యాంకు

వేదాయపాళెం స్టేట్ బ్యాంక్ నూతన భవనానికి 16 తేది డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఆర్. కందస్వామి రిబ్బను కత్తిరించారు. రీజనల్ మేనేజరు శ్రీ పి. ఎల్. ఎన్. రావ్లు అధ్యక్షించారు. మాజీకలెక్టరు శ్రీ మునిరత్నం మాట్లాడారు. బ్రాంచి మేనేజరు శ్రీ శివరామయ్య స్వాగత వందనాలు చెప్పారు.

ఇంతకుముందున్న భవనం చాలఇరుకుగా ఖాతాదారులకు అసౌకర్యంగా వుండేది. ఈ కొత్తభవనం మెయిన్‌రోడ్డులోనే వున్నందువల్ల అందరికీ అందుబాటులో విశాలంగా వుంది. ఈ సందర్భంగా 9 మంది మహిళలకు సూయింగ్ మెషిన్లను రుణాలుగా అందజేశారు.

*

### జనవాణి

(8 వ పేజీ తరువాయి)

వెళ్ళిపోతాయి. గంటలతరబడి బస్సుల కోసం పడిగాపులుగాసినా, నిమిషానికి ఒక ఆర్. టి. సి. బస్సు వస్తూపోతూ వుంటుందిగాని, ఒక్కటీ ఆగదు. ఏ భారీ వాహనో బ్రతిమలాడి నెల్లూరు చేరవలసి వస్తున్నది. ఏమిటీ దౌర్భాగ్యం? ఆ గ్రామం ఏమి పాపంచేసింది? అర్ధపరి ప్యాసింజరు బస్సులన్నీ విధిగా అక్కడ ఆగేవేర్పాటు చేయకూడదా అధికారులు?

నెల్లూరు — ఎ. సూర్యప్రకాశరావు.

*

### 50 ఏళ్ళ క్రితం

(8వ పేజీ తరువాయి)

వెంకయ్యనాయుడుగారలు ప్రెసిడెంటుగిరి కావాలంటున్నారు.

ఎదటిపక్షంలో గోయిందయ్య తీవ్రంగా పనిజేస్తున్నారు.

* * *

కాంగ్రెస్ పీడుసాహెబును ఎదటి పక్షంవారు అపహరించి ఎక్కడనో బందిఖానాలో వుంచారు.

కాంగ్రెస్ ముద్దుకృష్ణారెడ్డిగారూ! యీ విషయం తమకు తెలియదంటారా?

• • •

కాంగ్రెస్‌పక్ష సభ్యుడు తిమ్మల కొండారెడ్డి గారు గోయిందరెడ్డిగారి కారులోవెళ్ళి కావలి ప్రాంతపు బోర్డు మెంబర్లను క్యాన్వాస్‌చేసి వచ్చినట్లు సాక్ష్యంవున్నది. ఈలాంటి పార్టీపదవిను తూటుపొడిచే పందికొక్కులను బైటకు తరిమితే పార్టీకిలోటువస్తుందా?

*


# ఆహ్వానం

నిన్న జయశ్రీ వాళ్లింటికి వెళ్లాను! ఆమె ఎంత అందంగా, నిగనిగలాడుతూ వుందో తెలుసా?

ఆమె అలంకరణ సామగ్రి అంతా నందా ఫ్యాన్సీస్ లో కొంటుంది. అందుకే అంత శోభ!




# నందా ఫ్యాన్సీస్

చిన్న బజారు, నెల్లూరు.

ముచ్చటగా మూడవ సంవత్సరములో

అడుగిడుచున్న శుభసందర్భమును

పురస్కరించుకొని, విశాలమైన

మా నూతన షో రూమ్

ప్రారంభోత్సవమునకు

అందరూ ఆహ్వానితులే,

మీ రాకే-మా ఆనందం

24-11-88 గురువారం

ఉదయం 10-30 గంll కు

శుభారంభం

ఇట్లు మీ

నందా ఫ్యాన్సీస్


Edited, Published & Printed by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001